సాక్షి తిరుపతి

శనివారం । 14 । అక్టోబర్ । 2023



పాదయాత్రకు అపూర్వ స్పందన

చంద్రగిరిలో మోహిత్‌రెడ్డి చేపట్టిన గడప గడపకు మహాపాదయాత్రకు విశేష స్పందన లభిస్తోంది.

- IIలో



'తెగిన'పేగు బంధం!

తెగిపడిన విద్యుత్ వైరు తగలడంతో ఓ బాలుడు మృత్యువాత పడ్డాడు. ఈ ఘటన డక్కిలి మండలంలో విషాదాన్ని నింపింది.

- IIలో

	గరిష్ఠం	కనిష్ఠం
తిరుపతి	35	23
చిత్తూరు	35	25
తిరుమల	30	19
గూడూరు	36	25
నగరి	34	23

స్వగృహ సంబరం

పుంగనూరులో టిడ్కో గృహాల తాళాలను లబ్ధిదారులకు అందిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ రెడ్డెప్ప, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, కలెక్టర్ షణ్మోహన్ తదితరులు



"పేదల సొంతింటి కలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాకారం చేస్తున్నారు. ప్రతి కుటుంబానికీ గూడు కల్పించాలనే మహోన్నత ఆశయంతో ముందుకు సాగుతున్నారు. అందులో భాగంగానే లక్షలాది మందికి ఇంటి స్థలాలు పంపిణీ చేశారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ గృహ నిర్మాణాలను శరవేగంగా పూర్తి చేయిస్తున్నారు. ఉత్తమ లక్ష్యంతో నిరుపేద బతుకుల్లో వెలుగులు నింపుతున్నారు. ఈ క్రమంలో అత్యాధునిక వసతులతో జగనన్న కాలనీలను తీర్చిదిద్దారు. నాణ్యమైన టిడ్కో ఇళ్లను అద్భుతంగా నిర్మించి పంపిణీ చేస్తున్నారు'' అంటూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వివరించారు. శుక్రవారం పుంగనూరులో టిడ్కో గృహాల ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

- పుంగనూరులో టిడ్కో ఇళ్ల ప్రారంభం
- సంతోషంగా సామూహిక గృహ ప్రవేశాలు
- లబ్ధిదారుల హర్షాతిరేకాలు
- నూతన వస్త్రాలు పంపిణీ చేసిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

పుంగనూరు : పట్టణంలో నూతనంగా నిర్మించిన టిడ్కో ఇళ్లతోపాటు జగనన్న కాలనీల్లో శుక్రవారం సామూహిక గృహ ప్రవేశాలను పండుగ వాతావరణంలో చేయించారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఎంపీ రెడ్డెప్ప, కలెక్టర్ షణ్మోహన్‌తో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. పుంగనూరులోని గూడూరుపల్లె వద్ద నిర్మించిన 1,536 టిడ్కో ఇళ్లు, జగనన్న కాలనీలోని 732 గృహాలను ప్రారంభించారు. లబ్ధిదారులకు నూతన వస్త్రాలు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ క్రమంలో ముందుగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శులు పెద్దిరెడ్డి, బైరెడ్డిపల్లె కృష్ణమూర్తి, రెడ్డెప్ప, జానపదకళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం, పీకేఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్, ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అలీమ్ బాషా, కౌన్సిలర్ కాంతమ్మ పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని 1,221 మహిళా సంఘాలకు సున్నావడ్డీ పథకం కింద రూ.25 కోట్ల చెక్కులు పంపిణీ చేశారు. ఏటిగడ్డపాళ్యెం, తాటిమాకులపాళ్యెం, కొత్తపేట, యూబీ కాంపౌండులో ప్రజలకు రక్షిత మంచినీటిని అందించేందుకు ఎంపీ మిథున్‌రెడ్డి రూ.10లక్షల వ్యయంతో నిర్మించిన నాలుగు ఆర్‌ఓ ప్లాంట్లను ప్రారంభించారు.

31 బ్లాకులు.. 1,536 ఇళ్లు

పుంగనూరులోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం వెనుక భాగంలో సుమారు రూ.10 కోట్లు విలువైన 5 ఎకరాల్లో 31 బ్లాకులుగా 1, 536 టిడ్కో గృహాలు నిర్మించారు. ఒక్కో ఇంటికి రూ. 6లక్షలు ఖర్చు చేసి నాణ్యతాప్రమాణాలతో సుందరంగా నిర్మించారు. 30 అడుగుల వెడల్పు గల సిమెంటు రోడ్లు, కాలువలు, ఆర్చి నిర్మించారు. రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటి, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు.అలాగే ఓవర్‌హెడ్ ట్యాంకుల ద్వారా పైపు లైన్లు వేసి ఇంటింటికి కొళాయిల ద్వారా నీటి సరఫరాకు చర్యలు చేపట్టారు. ఇందు కోసం మొత్తం రూ.99.49 కోట్లు వెచ్చించారు.

ఉచితంగా పంపిణీ

గత టీడీపీ సర్కారు టిడ్కో ఇళ్ల లబ్ధిదారుల నుంచి రూ.2.65 లక్షల చొప్పున వసూలు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు జీఓ సైతం జారీ చేసింది.అయితే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ జీఓను రద్దు చేసింది. ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేకుండా రూ.15లక్షల విలువైన ఇల్లు, స్థలాన్ని లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలని సంకల్పించింది. దీనిపై లబ్ధిదారుల్లో హర్షాతిరేకం వ్యక్తమైంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై సర్వత్రా ప్రశంసల జల్లు కురిసింది.



మహిళా సంఘాలకు మెగా చెక్కు అందిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి , ఎంపీ రెడ్డెప్ప, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్యే వెంకటేగౌడ



సభకు హాజరైన అశేష జనసందోహం

న్యూస్‌రీల్

బలవంతపు వసూళ్లకు పాల్పడితే చర్యలు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల నుంచి బలవంతపు వసూళ్లకు పాల్పడితే శాఖాపరమైన చర్యలు తప్పవని ఈఓ సాగర్ బాబు హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. సెల్‌ఫోన్ కౌంటర్లలో భక్తుల నుంచి అధిక మొత్తంలో వసూలు చేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. అక్కడ ఎలాంటి వసూళ్లకు పాల్పకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. దళారీలను అరికట్టాలని అధికారులు, సీఎస్‌ఓను కోరారు. క్యూ సరిగా నిర్వహించాలని, సిబ్బంది విధిగా యూనిఫాం ధరించాలని, లేని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. మహాలయ అమావాస్య, ఆదివారం, సోమవారం రోజుల్లో భక్తులు దేవస్థానానికి అధికంగా వస్తుంటారని, ఈ నేపథ్యంలో కార్యాలయ సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు.

అదనపు లగేజీ కౌంటర్లు

తిరుమల: తిరుమలలో అక్టోబర్ 15 నుంచి 23వ తేదీ వరకు జరగనున్న నవరాత్రి బ్రహ్మోత్సవాల రద్దీని దృష్టిలో ఉంచుకుని టీటీడీ శ్రీవారి సేవా సదన్ ఎదురుగా అదనపు లగేజీ కౌంటర్లు సిద్ధం చేసింది. బ్రహ్మోత్సవాల్లో రద్దీ పెరిగే అవకాశం ఉండడంతో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పీఏసీ-4 లగేజీ కౌంటరును తాత్కాలికంగా మూసివేసింది. వీరి సౌకర్యార్థం వరాహస్వామి విశ్రాంతి గృహాలకు ఎదురుగా, కల్యాణవేదిక వెనుకవైపు గల శ్రీవారి సేవాసదన్ ఎదురుగా అదనంగా మూడు లగేజీ కౌంటర్లు ఏర్పాటు చేసింది. ఆయా కౌంటర్లలో లగేజీ, సెల్‌ఫోన్లు పొందే విధంగా ఏర్పాట్లు చేపట్టింది. అలాగే బ్రహ్మోత్సవాల్లో భాగంగా అక్టోబర్ 19న గరుడ సేవను పురస్కరించుకుని తిరుమల-తిరుపతి ఘాట్ రోడ్లలో ద్విచక్ర వాహనాల రాకపోకలను రద్దు చేస్తున్నట్టు టీటీడీ ప్రకటించింది.

అభివృద్ధిలో ఇన్నోవేటర్లదే కీలక పాత్ర



ప్రయాసీలకు నిధులు అందజేస్తున్న వీసీ, రిజిస్ట్రార్

తిరుపతి సిటీ: ప్రపంచ సవాళ్లను ఎదుర్కొనే ఆవిష్కరణలను అభివృద్ధి చేయడంలో ఇన్నోవేటర్లు (ప్రయాసీలు) కీలక పాత్ర పోషించాలని పద్మావతి మహిళా యూనివర్సిటీ వీసీ డాక్టర్ డీ.భారతి సూచించారు. శుక్రవారం వర్సిటీలో నిధి ప్రయాస్ కేంద్రంలోని ప్రయాసీల ఆవిష్కరణల కోసం కేటాయించిన మొదటి విడత నిధులను వీసీ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిధి ప్రయాస్ ప్రధాన లక్ష్యం వినూత్న ఆలోచనను నమూనాగా అనువదించడానికి వీలు కల్పించడమేనన్నారు. ఆవిష్కర్తలు, విద్యాసంస్థలు, ఇంక్యుబేటర్ మధ్య కనెక్టివిటీతో డైనమిక్ ఇన్నోవేషన్ ఏకోసిస్టమ్‌ను ప్రయాస్ కేంద్రం ప్రోత్సహిస్తోందన్నారు. ఇందులో భాగంగా కేంద్రం నిధి ప్రయాస్ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఎంపిక చేసిన 14 కేంద్రాలలో మహిళా వర్సిటీలోని ప్రయాస్ కేంద్రం ఒకటి అని పేర్కొన్నారు. మొదటి సంవత్సరం నిధులు అందించేందుకు రూ.2.2 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. దీంతో దేశవ్యాప్తంగా అందిన అనేక దరఖాస్తుల నుంచి 15 మంది సభ్యులు నిధి ప్రయాసీలుగా ఎంపికయ్యారని తెలిపారు. వీరికి మూడు విడతలుగా దాదాపు రూ.90 లక్షలు అందిస్తారని చెప్పారు. ఎంపికైన ప్రయాసీలకు మొదటి విడతలో భాగంగా వీసీ డీ.భారతి, రిజిస్ట్రార్ ఎస్.రజిని నిధులను అందజేశారు. ప్రొఫెసర్ జ్యోతి, సుర్యాకుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఈఎస్‌ఐలో మౌలిక వసతులు



ఎంపీ గురుమూర్తి

తిరుపతి తుడా: తిరుపతిలోని ఈఎస్‌ఐ ఆస్పత్రిలో మౌలిక వసతుల కల్పనకు కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి ఆకస్మిక తనిఖీలో భాగంగా ఇటీవల ఈఎస్‌ఐ ఆస్పత్రిని సందర్శించారు. ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలు, వైద్య పరికరాలు, రోగుల సౌకర్యాలు, ఉద్యోగుల సదుపాయాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా రోగులు, వారి సహాయకులు, ఉద్యోగులు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులతో చర్చించి లోటుపాట్లను తెలుసుకున్నారు. ఆపై వాటి ఆధారంగా ఎంపీ పార్లమెంట్‌లో ఎకరువు పెట్టారు. తర్వాత కేంద్ర కార్మికశాఖ మంత్రిని కలిసి వినతి పత్రాని సమర్పించారు. దీనిపై స్పందించిన కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ ఈఎస్‌ఐ ఆస్పత్రిలో అవసరమైన వసతులు కల్పించాలని ఆదేశించింది. అందులో భాగంగా 50 పడకల ఆస్పత్రిని వంద పడకల ఆస్పత్రిగా మార్చడం, శస్త్రచికిత్సల విభాగం, ప్రయోగశాల, అధునాతన చికిత్సా పరికరాలు, హాస్పిటల్ సిబ్బంది కోసం నివాసాలు, ఆస్పత్రి అభివృద్ధి కోసం కమిటీ, అవసరమైన తాగునీటి సదుపాయంతో పాటుగా ఉద్యోగుల పనిభారం తగ్గించేందుకు తగినంత సిబ్బంది నియామకాలు చేపట్టాలని సూచించింది.

ఇది పేదల ప్రభుత్వం



సంక్షేమ బుక్‌లెట్ అందుకుంటున్న సుబ్బమ్మ

వెంకటగిరి రూరల్: 'ఇది పేదల ప్రభుత్వం. మళ్లీ జగన్ ప్రభుత్వమే రావాలి'అని పట్టణంలోని బంగారుపేటకు చెందిన వలికల సుబ్బమ్మ(85) ఆకాంక్షించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆమె వద్దకు వెళ్లిన వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి వద్ద తన ఆకాంక్షను వెలిబుచ్చారు. జగన్ పాలనలో ప్రజలు, విద్యార్థులు, మహిళలు చల్లంగా జీవిస్తున్నారని తెలిపారు. అదే ప్రాంతానికి చెందిన యారాసి కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజాసమస్య పరిష్కారం కోసం స్వయంగా ప్రతి గడప వద్దకు వచ్చి తెలుసుకోవడం శుభ పరిణామమన్నారు. అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటామని తెలిపారు.

శ్రీవారి దర్శనానికి 6 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో 22 కంపార్ట్‌మెంట్లు నిండాయి. గురువారం అర్ధరాత్రి వరకు 65,937 మంది స్వామివారిని దర్శించుకోగా 24,01 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామి వారికి కానుకల రూపంలో హుండీలో రూ. 4.28 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. దర్శన టిక్కెట్లు లేని భక్తులకు 6 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనం లభిస్తోంది.



నవరాత్రి బ్రహ్మోత్సవాలకు తిరుమల ముస్తాబైంది. కళ్లు మిరుమిట్లు గొలిపే విద్యుత్ వెలుగులు.. మనసు హత్తుకునే ఆధ్యాత్మిక ఏర్పాట్లతో ఆకట్టుకుంటోంది. ఈనెల 15 నుంచి 23వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. ఇందులో భాగంగా శనివారం రాత్రి వైఖానస ఆగమోక్తంగా బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ గావించేందుకు ఏర్పాట్లు పూర్తిచేసింది. - తిరుమల

మత్తు పదార్థాల వినియోగం అనర్థం



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటరమణారెడ్డి

తిరుపతి అర్బన్: మత్తు పదార్థాల వినియోగంతో జీవితాలు సర్వనాశనమవుతాయని కలెక్టర్ కే.వెంకటరమణారెడ్డి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో మత్తుపదార్థాల నివారణకు సంబంధించి అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మత్తు వాడకంతో వచ్చే అర్థాలపై అవగాహన కల్పించాలని చెప్పారు. పట్టణ, నగర ప్రాంతాల్లోనే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో, విద్యా సంస్థల్లో అవగాహన పెంచాలన్నారు. ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాల నివారణకు పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో గూడూరు ఆర్డీఓ కిరణ్‌కుమార్, ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారిణి శిరీష, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సుభాషిణి, అడిషనల్ ఎస్పీ లా అండ్ ఆర్డర్ కులశేఖర్, జిల్లా అటవీ శాఖాధికారి సతీష్, ఇంటెలిజెన్స్ బ్యూరో డీఎస్పీ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తుమ్మలగుంటకు బ్రహ్మోత్సవ శోభ



విద్యుత్ వెలుగుల్లో కల్యాణ వెంకన్న ఆలయం

తిరుపతి రూరల్: నవరాత్రి బ్రహ్మోత్సవాలకు తుమ్మలగుంట శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. రంగు రంగుల విద్యుత్ దీపాలతో దేదీప్యమానంగా వెలుగుతూ భక్తులను విశేషంగా ఆకర్షిస్తోంది. శనివారం సాయంత్రం 6.20 గంటలకు బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేయనున్నారు. ఉదయం స్వామి వారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి, నిత్య కై ంకర్యాలు నిర్వహించనున్నారు. ఆ తర్వాత భక్తులకు స్వామివారి సర్వదర్శ భాగ్యం కల్పించనున్నారు. ఆ తర్వాత ఉత్సవర్లను అలంకార మండపానికి తీసుకొచ్చి ప్రత్యేక వేదికపై కొలువుదీర్చి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించనున్నారు. సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 8 వరకు పుణ్యాహ వచనం, మృత్సంగ్రహణం, సేనాధిపతి ఉత్సవం, యాగశాలలో అంకురార్పణ, శుద్ధి క్రతువులు ఆగమోక్తంగా నిర్వహించనున్నారు. యాగశాలలో నిర్వహించే అంకురార్పణ క్రతువులో నవధాన్యాలను నవపాలికల్లో నింపి సకల దేవతలను స్వామి వారి ఉత్సవాలకు ఆహ్వానించనున్నారు. అనంతరం స్వామి వారి బ్రహ్మోత్సవ ఏర్పాట్లు పర్యవేక్షణ చేసేందుకు విశ్వక్సేనుల వారిని మాడ వీధుల్లో ఊరేగింపుగా తీసుకువెళ్లనున్నారు.

దేదీప్యమానం..కల్యాణ వెంకన్న క్షేత్రం

తుమ్మలగుంట శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం విద్యుద్దీపాలతో శోభాయమానంగా వెలుగొందుతోంది. నవరాత్రి ఉత్సవాలకు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేపట్టారు. ఆలయానికి వచ్చే ప్రధాన రహదారుల వెంట, ఆలయ ప్రాంగణంలోనూ ఏర్పాటు చేసిన దేవతామూర్తుల విద్యుత్ కటౌట్లు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా విష్ణుమూర్తి దశావతారాల కటౌట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.

మహా పాదయాత్రకు అపూర్వ స్పందన


పెద్దగోర్పాడులో మోహిత్‌రెడ్డిని ఘనంగా స్వాగతిస్తున్న మహిళలు

పాకాల: మండలంలోని పెద్దగోర్పాడు పంచాయతీలో చంద్రగిరి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చేపట్టిన గడప గడపకు మహాపాదయాత్రకు విశేష స్పందన లభించింది. శుక్రవారం ఆయన పంచాయతీ పరిధిలోని పెద్దగోర్పాడు హరిజనవాడ, కొత్తపల్లి, బావిరాగన్నచెరువు, సింగారెడ్డిపల్లి, పెద్దగోర్పాడు గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా తమ అభిమాన నేతను చూసి స్థానికులు ఉప్పొంగిపోయారు. బాణసంచా పేల్చుతూ.. పూల వర్షం కురిపిస్తూ.. గజమాలలు వేస్తూ అపూర్వ స్వాగతం పలికారు. మహిళలు మంగళహారతులు పడుతూ, గుమ్మడి కాయతో దిష్టిదీసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ నవరత్నాలతో పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాయన్నారు.

సమస్యలు పరిష్కరిస్తూ.. వినతులు స్వీకరిస్తూ

గడప గడప కార్యక్రమంలో వచ్చిన వినతులు స్వీకరిస్తూ వాటిని పరిష్కరించాలని సబంధిత అధికారులను మోహిత్‌రెడ్డి ఆదేశించారు. పెద్దగోర్పాడు హరిజనవాడలో తరచూ విద్యుత్ సమస్యలు తలెత్తుతున్నాయని, అధికారులు స్పందించడం లేదని స్థానికులు మోహిత్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన ఆయన విద్యుత్ శాఖ ఎస్ఈతో మాట్లాడి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యుత్‌శాఖ అధికారుల నిర్లక్ష్యంపై అసహనం వ్యక్తం చేశారు.

అన్ని వర్గాల అభివృద్ధే ధ్యేయం

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఏకైక సీఎం జగనన్న మాత్రమేనని మోహిత్ కొనియాడారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ఆయన అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. సీఎం అడుగుజాడల్లో నడుస్తూ, ప్రజాసేవే పరమావధిగా చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని గుర్తుచేశారు. పెద్దగోర్పాడు పంచాయతీ అభివృద్ధికి రూ.3.18 కోట్లు వెచ్చించినట్టు వెల్లడించారు. పంచాయతీలో జగనన్న సమావేశ మందిరం, యోగా ధ్యానమందిరం, ఆర్వో వాటర్‌ప్లాంట్, కర్మక్రియల భవనం, ప్రజావేదిక, సీసీ రోడ్లు, నాడు-నేడుతో పాఠశాలల్లో మౌలిక వసతుల ఏర్పాటు వంటి అభివృద్ధి పనులు చేపట్టినట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ లోకనాథం, మండల కన్వీనర్ నంగా నరేష్‌రెడ్డి, కపిలేశ్వర్‌రెడ్డి, హరిప్రసాద్ రెడ్డి, భాస్కర్‌నాయుడు, హరికృష్ణారెడ్డి, పవన్‌కుమార్, మునిరత్నంరెడ్డి, మణి, హరి, రామకృష్ణమనాయుడు, రమేష్, ఎంపీటీసీ గౌతమి, వినాయక, ఏఎంసీ చైర్మన్ లింగయ్య, బాబురెడ్డి, యతీశ్వర్‌రెడ్డి, రహీం, నాగూర్ పాల్గొన్నారు.


అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధుడిని ఆప్యాయంగా పలకరిస్తున్న మోహిత్‌రెడ్డి

జగనన్నపాలన దేశానికే ఆదర్శం


సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరిరూరల్: ప్రజలకు అతిచేరువలో పారదర్శకమైన పాలన అందించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సువర్ణ పరిపాలన దేశానికే ఆదర్శమని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని బంగారుపేట రెండో వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇప్పటి వరకు ప్రజలు ఏఏ పథకాల్లో ఎంత లబ్ధిపొందారన్న అంశాన్ని వివరిస్తూ గడప గడపలో వచ్చిన సమస్యలను సావదానంగా వింటూ పరిష్కార దిశగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు ఏ ప్రభుత్వం చేయని విధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి, పార్టీలకతీతంగా, పారదర్శకంగా అర్హతే ప్రామాణికంగా పాలన సాగిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో సుపరిపాలనతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల మనస్సులో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని కొనియాడారు. రానున్న 2024 ఎన్నికల్లో ప్రజలు మరింత ఉత్సాహంగా పని చేసి, అత్యధిక మెజార్టీతో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ సీఎంగా చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, వైస్ చైర్మన్ ఎస్ బాలయ్య, విప్ పీ లక్ష్మి, కౌన్సిలర్ సుబ్బారావు, కళ్యాణి, నాయకులు వీ కృష్ణయ్య, కాటయ్య, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

సెలవులకు కొడుకును తీసుకొచ్చేందుకు వెళుతూ..

– గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి


హరీష్ మృతదేహం

నాయుడుపేటటౌన్: దసరా సెలవులు ఇవ్వడంతో కుమారుడిని హాస్టల్ నుంచి తీసుకొచ్చేందుకు కొరిడి హరిష్(31) అనే వ్యక్తి ద్విచక్రవాహనంలో గొట్టిప్రోలుకు వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొంది. శుక్రవారం సాయంత్రం బిరదవాడ సమీపంలో జరిగిన ఈ ఘటనలో హరిష్ అక్కడిక్కడే మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు.. సూళ్లూరు పేట మండలం కోటాపోలూరు గ్రామానికి చెందిన కొరిడి హరీష్ అపాచి పరిశ్రమలో పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. మృతునికి భార్య కళావతి ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు అభిలాష్ మండలంలోని గొట్టిప్రోలు గ్రామంలో ఉన్న వసతి గృహంలో ఉంటు 6వ తరగతి చదువుకుంటున్నాడు. ఈక్రమంలో కుమారుడడి దసరా సెలవులు ఇవ్వడంతో తీసుకొచ్చేందుకు హరిష్ కోటాపోలూరు గ్రామం నుంచి బైక్‌పై గొట్టిప్రోలుకు బయలు దేరారు. మార్గం మధ్యలో బిరదవాడ సమీపంలో వెనుక నుంచి గుర్తు తెలియని వాహనం వేగంగా వచ్చి, హరిష్ బైక్ ఢీకొని, ఆగకుండా వెళ్లిపోయింది. దీంతో హరీష్ అక్కడిక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఎస్ఐ కృష్ణయ్య, కానిస్టేబుల్ కుమార్‌రాజా సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. హరీష్ మృతదేహాన్ని పోస్టుమార్టమ్ కోసం నాయుడుపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రెండు ప్రొక్లెయిన్లు సీజ్

సైదాపురం: అక్రమంగా ఖనిజం తవ్వుతున్న రెండు ప్రొక్లెయిన్లను శుక్రవారం జిల్లా మైనింగ్ విజిలెన్స్ అధికారులు సీజ్ చేశారు. ఈ సందర్భంగా విజిలెన్స్ ఏడీ బాలాజీ నాయక్ మాట్లాడుతూ చాగణం సమీపంలో ఎలాంటి మైనింగ్ అనుమతులు లేకుండా అక్రమంగా ఖనిజ సంపదను తీస్తున్న రెండు ప్రొక్లెయిన్లను సీజ్ చేసి, సైదా పురం పోలీసులకు అప్పగించామన్నారు. ప్రభు త్వం అనుమతులు లేని చోట్ల మైనింగ్ తవ్వకా లు చేపడితే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్ఐ వెంకటకృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఏటీఎం చోరీ కేసును ఛేదించిన పోలీసులు


పట్టుబడిన గంజాయి, నాటు తుపాకులను చూపిస్తున్న ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి

తిరుపతి క్రైం: తిరుపతిలో గతనెల 14వ తేదీన తెల్లవారుజామున ఏటీఎంలో జరిగిన నగదు చోరీ కేసును తిరుపతి రూరల్ పోలీసులు ఛేదించినట్లు జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. తిరుపతిలోని ఎంఆర్‌పల్లి పరేడ్ గ్రౌండ్స్‌లో విలేకరులకు వివరాలు వెల్లడించారు. గత నెల 14వ తేదీన తెల్లవారుజామున తిరుపతి రూరల్ మండలం, ధనలక్ష్మి నగర్, కెనరా బ్యాంక్ సమీపంలో ఉన్న ఎస్‌బీఐ ఏటీఎంలోని 18 లక్షల ఇరవై ఆరు వేల 500 రూపాయలను గుర్తుతెలియని దొంగలు దోచుకెళ్లారు. ఘటనా స్థలంలో దొరికిన ఫింగర్ ప్రింట్ ఆధారంగా దర్యాప్తు చేపట్టగా ఇదే తరహా దొంగతనం హిమాచల్‌ప్రదేశ్‌లోని చిగురువాడ పోలీస్ స్టేషన్లో జరిగినట్లుగా గుర్తించారు. అక్కడ దొరికిన ఆధారాలను బట్టి హరియాణా రాష్ట్రానికి చెందిన మేవాత్ గ్యాంగ్ ఏటీఎం చోరీ చేసినట్లుగా గుర్తించారు. ఈ గ్యాంగ్‌ను తిరుపతి రూరల్ మండలం గరుడాద్రి అపార్ట్‌మెంట్స్ సమీపంలో శుక్రవారం అరెస్ట్ చేశారు. విచారణలో నిందితులు సర్దార్ ఖాన్, వసీం, అర్షద్‌ఖాన్, ఇర్షాద్ అలియాస్ అప్సర్ కాన్, నసీరుద్దీన్ అలియాస్ నస్రు ఏటీఎం దొంగతనం చేసింది తామేనని ఒప్పుకున్నారు. వీరి వద్ద నుంచి రెండు లక్షల రూపాయలు, తిరువళ్లూరులో దొంగిలించిన ఈఈసీఓ కారు, 21 కేజీల గంజాయి, రెండు నాటు తుపాకులు, గ్యాస్ గన్, గ్యాస్ సిలిండర్, ఆక్సిజన్ సిలిండర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ గ్యాంగ్‌కే చెందిన రహడీ సద్దాం, అమీర్ ఖాన్ పరారీలో ఉన్నారు. వారిని కూడా త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు తెలిపారు. కాగా, పట్టుబడిన నిందితులపై వివిధ రాష్ట్రాల్లో కేసులు నమోదయ్యాయని పోలీసులు చెప్పారు.

నేటి నుంచి విద్యుత్ ఉద్యోగుల క్రీడా సంబరం

తిరుపతి రూరల్: రాష్ట్ర స్థాయి క్రీడా సంబరానికి తిరుపతి ముస్తాబవుతోంది. ఏపీ ట్రాన్స్‌కో, జెన్‌కో, ఎస్పీడీసీఎల్, సీపీడీసీఎల్, ఈపీడీసీఎల్ విద్యుత్ ఉద్యోగుల ఇంటర్ సర్కిల్ హాకీ, బాస్కెట్‌బాల్, షటిల్ పోటీలు-2023 శనివారం తిరుపతిలో ప్రారంభం కానున్నాయి. మూడు రోజుల పాటు ఈ పోటీలు నిర్వహించనున్నారు. శనివారం ఉదయం 9 గంటలకు ఎస్వీ ఆర్ట్స్ కళాశాల క్రీడా మైదానంలో ఈ పోటీలను ఎస్పీడీసీఎల్ సీఎండీ సంతోషరావు ప్రారంభించనున్నారు. రాష్ట్రంలోని నలుమూలల నుంచి దాదాపు 279 మంది విద్యుత్ ఉద్యోగులు వివిధ పోటీల్లో పాల్గొననున్నారు. ఎస్పీడీసీఎల్ తిరుపతి స్పోర్ట్స్ కౌన్సిల్ చైర్మన్, జిల్లా ఎస్ఈ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఇప్పటికే మూడు మైదానాల్లో ఏర్పాట్లు పూర్తిచేశారు. శుక్రవారం సాయంత్రం స్పోర్ట్స్ కౌన్సిల్ చైర్మన్ కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి వాసుదేవరెడ్డి పర్యవేక్షించారు. స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రతినిధులు వాసురెడ్డి, పురుషోత్తం, లీలారాం, అధికారులు పాల్గొన్నారు.

వేదిక్ వర్సిటీలో ఘనంగా మాతృభూమికి వందనం


కార్యక్రమంలో వీసీ, అధ్యాపకులు, వలంటీర్లు

తిరుపతి సిటీ: శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయంలో శుక్రవారం మాతృభూమికి వందనం అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వీసీ ఆచార్య రాణీ సదాశివమూర్తి పాల్గొని, త్రివర్ణ రంగులతో రూపొందించిన కలశాల్లో మట్టి, బియ్యం సేకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. స్వాతంత్ర సమరయోధులు, అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి కీర్తిని కొనియాడారు. భారతదేశంలో పుట్టడం మన అదృష్టమని, భారతీయతను, భరతజాతి గౌరవాన్ని, భారతదేశ గొప్పతనాన్ని నలుదిశలా వ్యాప్తి చేయాల్సి బాధ్యత మనందరి పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ రాధేశ్యామ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు నీలకంఠం, భారత్ శేఖరచార్యులు, గణేష్ ప్రసాద్ భట్, ఫణి, యజ్ఞేశ్వర యాజులు పాల్గొన్నారు.

తెగిన పేగుబంధం!

– విద్యుత్‌షాక్‌తో చిన్నారి మృతి


పెంచలప్రసాద్ మృతదేహం వద్ద రోదిస్తున్న తల్లిదండ్రులు

దక్కిలి: విద్యుత్ వైరు తల్లిదండ్రుల పేగు బంధాన్ని తెంచింది. బుడిబుడి అడుగులు.. ముద్దుముద్దు పలుకులతో సందడిగా తిరిగే చిన్నారి ప్రాణాలను బలితీసుకుంది. తల్లిదండ్రులకు కడుపు కోతను మిగిల్చింది. ఈ ఘటన దక్కిలి మండలం, నరసనాయుడుపల్లి దళితవాడలో శుక్రవారం ఉదయం విషాదాన్ని నింపింది. స్థానికులు, పోలీసుల కథనం.. నరసనాయుడుపల్లి దళితవాడకు చెందిన పెంచల నరసింహులు, సుబ్బలక్ష్మి దంపతుల కుమారుడు మోరా పెంచలప్రసాద్ (4) శుక్రవారం ఉదయం ఇంటి నుంచి బహిర్భూమి నిమిత్తం వీధిలోకి వచ్చాడు. అదే సమయంలో అక్కడ ఉన్న విద్యుత్ స్తంభం దగ్గర ఎల్‌టీ లైన్ తెగిపడి ఉంది. ఊహ తెలియని ఆ చిన్నారి విద్యుత్ తీగకు తగలడంతో షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందాడు. వెంటనే మెయిన్‌లైన్ విద్యుత్ సరఫరా నిలుపుదల చేసి బాలుడి మృతదేహాన్ని పక్కకు తీశారు. విషయం తెలుసుకున్న దక్కిలి ఎస్ఐ నాగరాజు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాలుడి మృతదేహం వద్ద తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. కేసు దర్యాప్తులో ఉంది.

బ్రహ్మోత్సవాలకు మేము సైతం


రిటైర్డ్ ఉద్యోగులతో మాట్లాడుతున్న డీపీటీఓ చెంగల్‌రెడ్డి

తిరుపతి అర్బన్: శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు శనివారం నుంచి ప్రారంభంకానున్న నేపథ్యంలో పలువురు ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు శుక్రవారం డీపీటీఓ చెంగల్‌రెడ్డిని ఆయన చాంబర్‌లో కలిశారు. బ్రహ్మోత్సవాల్లో భక్తులకు సేవ చేసుకోవడానికి స్వచ్ఛందంగా ముందుకొస్తున్నట్టు వెల్లడించారు. తమ సేవలు వినియోగించుకోవాలని కోరారు.







పాదయాత్రకు అపూర్వ స్పందన

చంద్రగిరిలో మోహిత్‌రెడ్డి చేపట్టిన గడప గడపకు మహాపాదయాత్రకు విశేష స్పందన లభిస్తోంది. - 10లో



'తెగిన'పేగు బంధం!

తెగిపడిన విద్యుత్ వైరు తగలడంతో ఓ బాలుడు మృత్యువాత పడ్డాడు. ఈ ఘటన డక్కిలి మండలంలో విషాదాన్ని నింపింది. - 10లో

	గరిష్టం	కనిష్టం
తిరుపతి	35	23
చిత్తూరు	35	25
తిరుమల	30	19
గూడూరు	36	25
నగరి	34	23

న్యూస్‌రీల్

బలవంతపు వసూళ్లకు పాల్పడితే చర్యలు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల నుంచి బలవంతపు వసూళ్లకు పాల్పడితే శాఖాపరమైన చర్యలు తప్పవని ఈఓ సాగర్ బాబు హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. సెల్‌ఫోన్ కౌంటర్లలో భక్తుల నుంచి అధిక మొత్తంలో వసూలు చేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. అక్కడ ఎలాంటి వసూళ్లకు పాల్పకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. దళారీలను అరికట్టాలని అధికారులు, సీఎస్ఓను కోరారు. క్యూ సరిగా నిర్వహించాలని, సిబ్బంది విధిగా యూనిఫాం ధరించాలని, లేని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. మహాలయ అమావాస్య, ఆదివారం, సోమవారం రోజుల్లో భక్తులు దేవస్థానానికి అధికంగా వస్తుంటారని, ఈ నేపథ్యంలో కార్యాలయ సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు.

అదనపు లగేజీ కౌంటర్లు

తిరుమల: తిరుమలలో అక్టోబర్ 15 నుంచి 23వ తేదీ వరకు జరగనున్న నవరాత్రి బ్రహ్మోత్సవాల రద్దీని దృష్టిలో ఉంచుకుని టీటీడీ శ్రీవారి సేవా సదన్ ఎదురుగా అదనపు లగేజీ కౌంటర్లు సిద్ధం చేసింది. బ్రహ్మోత్సవాల్లో రద్దీ పెరిగే అవకాశం ఉండడంతో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పీఏసీ-4 లగేజీ కౌంటరును తాత్కాలికంగా మూసివేసింది. వీరి సౌకర్యార్థం వరాహస్వామి విశ్రాంతి గృహాలకు ఎదురుగా, కల్యాణవేదిక వెనుకవైపు గల శ్రీవారి సేవాసదన్ ఎదురుగా అదనంగా మూడు లగేజీ కౌంటర్లు ఏర్పాటు చేసింది. ఆయా కౌంటర్లలో లగేజీ, సెల్‌ఫోన్లు పొందే విధంగా ఏర్పాట్లు చేపట్టింది. అలాగే బ్రహ్మోత్సవాల్లో భాగంగా అక్టోబర్ 19న గరుడ సేవను పురస్కరించుకుని తిరుమల-తిరుపతి ఘాట్ రోడ్లలో ద్విచక్ర వాహనాల రాకపోకలను రద్దు చేస్తున్నట్టు టీటీడీ ప్రకటించింది.

అభివృద్ధిలో ఇన్నోవేటర్లదే కీలక పాత్ర



ప్రయాసీలకు నిధులు అందజేస్తున్న వీసీ, రిజిస్ట్రార్

తిరుపతి సిటీ: ప్రపంచ సవాళ్లను ఎదుర్కొనే అవిష్కరణలను అభివృద్ధి చేయడంలో ఇన్నోవేటర్లు (ప్రయాసీలు) కీలక పాత్ర పోషించాలని పద్మావతి మహిళా యూనివర్సిటీ వీసీ డాక్టర్ డీ.భారతి సూచించారు. శుక్రవారం వర్సిటీలో నిధి ప్రయాస్ కేంద్రంలోని ప్రయాసీల ఆవిష్కరణల కోసం కేటాయించిన మొదటి విడత నిధులను వీసీ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిధి ప్రయాస్ ప్రధాన లక్ష్యం వినూత్న ఆలోచనను నమూనాగా అనువదించడానికి వీలు కల్పించడమేనన్నారు. ఆవిష్కర్తలు, విద్యాసంస్థలు, ఇంక్యుబేటర్ మధ్య కనెక్టివిటీతో డైనమిక్ ఇన్నోవేషన్ ఏకోసిస్టమ్‌ను ప్రయాస్ కేంద్రం ప్రోత్సహిస్తోందన్నారు. ఇందులో భాగంగా కేంద్రం నిధి ప్రయాస్ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఎంపిక చేసిన 14 కేంద్రాలలో మహిళా వర్సిటీలోని ప్రయాస్ కేంద్రం ఒకటి అని పేర్కొన్నారు. మొదటి సంవత్సరం నిధులు అందించేందుకు రూ.2.2 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. దీంతో దేశవ్యాప్తంగా అందిన అనేక దరఖాస్తుల నుంచి 15 మంది సభ్యులు నిధి ప్రయాసీలుగా ఎంపికయ్యారని తెలిపారు. వీరికి మూడు విడతలుగా దాదాపు రూ.90 లక్షలు అందిస్తారని చెప్పారు. ఎంపికైన ప్రయాసీలకు మొదటి విడతలో భాగంగా వీసీ డీ.భారతి, రిజిస్ట్రార్ ఎస్.రజిని నిధులను అందజేశారు. ప్రొఫెసర్ జ్యోతి, సుర్యాకుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

స్వగృహ సంబరం

"పేదల సొంతింటి కలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాకారం చేస్తున్నారు. ప్రతి కుటుంబానికీ గూడు కల్పించాలనే మహోన్నత ఆశయంతో ముందుకు సాగుతున్నారు. అందులో భాగంగానే లక్షలాది మందికి ఇంటి స్థలాలు పంపిణీ చేశారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ గృహ నిర్మాణాలను శరవేగంగా పూర్తి చేయిస్తున్నారు. ఉత్తమ లక్ష్యంతో నిరుపేద బతుకుల్లో వెలుగులు నింపుతున్నారు. ఈ క్రమంలో అత్యాధునిక వసతులతో జగనన్న కాలనీలను తీర్చిదిద్దారు. నాణ్యమైన టిడ్కో ఇళ్లను అద్భుతంగా నిర్మించి పంపిణీ చేస్తున్నారు'' అంటూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వివరించారు. శుక్రవారం పుంగనూరులో టిడ్కో గృహాల ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

- పుంగనూరులో టిడ్కో ఇళ్ల ప్రారంభం
- సంతోషంగా సామూహిక గృహ ప్రవేశాలు
- లబ్ధిదారుల హర్షాతిరేకాలు
- నూతన వస్త్రాలు పంపిణీ చేసిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

పుంగనూరులో టిడ్కో గృహాల తాళాలను లబ్ధిదారులకు అందిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ రెడ్డెప్ప, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, కలెక్టర్ షణ్మోహన్ తదితరులు



పుంగనూరు : పట్టణంలో నూతనంగా నిర్మించిన టిడ్కో ఇళ్లతోపాటు జగనన్న కాలనీల్లో శుక్రవారం సామూహిక గృహ ప్రవేశాలను పండుగ వాతావరణంలో చేయించారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఎంపీ రెడ్డెప్ప, కలెక్టర్ షణ్మోహన్‌తో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. పుంగనూరులోని గూడూరుపల్లె వద్ద నిర్మించిన 1,536 టిడ్కో ఇళ్లు, జగనన్న కాలనీలోని 732 గృహాలను ప్రారంభించారు. లబ్ధిదారులకు నూతన వస్త్రాలు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ క్రమంలో ముందుగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శులు పెద్దిరెడ్డి, బైరెడ్డిపల్లె కృష్ణమూర్తి, రెడ్డెప్ప, జానపదకళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం, పీకేఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్, ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అలీమ్ బాషా, కౌన్సిలర్ కాంతమ్మ పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని 1,221 మహిళా సంఘాలకు సున్నావడ్డీ పథకం కింద రూ.25 కోట్ల చెక్కులు పంపిణీ చేశారు. ఏటిగడ్డపాళ్యం, తాటిమాకులపాళ్యం, కొత్తపేట, యూబీ కాంపౌండులో ప్రజలకు రక్షిత మంచినీటిని అందించేందుకు ఎంపీ మిథున్‌రెడ్డి రూ.10లక్షల వ్యయంతో నిర్మించిన నాలుగు ఆర్‌ఓ ప్లాంట్లను ప్రారంభించారు.

31 బ్లాకులు.. 1,536 ఇళ్లు

పుంగనూరులోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం వెనుక భాగంలో సుమారు రూ.10 కోట్లు విలువైన 5 ఎకరాల్లో 31 బ్లాకులుగా 1, 536 టిడ్కో గృహాలు నిర్మించారు. ఒక్కో ఇంటికి రూ. 6లక్షలు ఖర్చు చేసి నాణ్యతాప్రమాణాలతో సుందరంగా నిర్మించారు. 30 అడుగుల వెడల్పు గల సిమెంటు రోడ్లు, కాలువలు, ఆర్చి నిర్మించారు. రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటి, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు.అలాగే ఓవర్‌హెడ్ ట్యాంకుల ద్వారా పైపు లైన్లు వేసి ఇంటింటికి కొళాయిల ద్వారా నీటి సరఫరాకు చర్యలు చేపట్టారు. ఇందు కోసం మొత్తం రూ.99.49 కోట్లు వెచ్చించారు.

ఉచితంగా పంపిణీ

గత టీడీపీ సర్కారు టిడ్కో ఇళ్ల లబ్ధిదారుల నుంచి రూ.2.65 లక్షల చొప్పున వసూలు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు జీఓ సైతం జారీ చేసింది.అయితే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ జీఓను రద్దు చేసింది. ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేకుండా రూ.15లక్షల విలువైన ఇల్లు, స్థలాన్ని లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలని సంకల్పించింది. దీనిపై లబ్ధిదారుల్లో హర్షాతిరేకం వ్యక్తమైంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై సర్వత్రా ప్రశంసల జల్లు కురిసింది.



మహిళా సంఘాలకు మెగా చెక్కు అందిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి , ఎంపీ రెడ్డెప్ప, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్యే వెంకటేగౌడ



సభకు హాజరైన అశేష జనసందోహం

ఈఎస్ఐలో మౌలిక వసతులు



ఎంపీ గురుమూర్తి

తిరుపతి తుడా: తిరుపతిలోని ఈఎస్ఐ ఆస్పత్రిలో మౌలిక వసతుల కల్పనకు కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి ఆకస్మిక తనిఖీలో భాగంగా ఇటీవల ఈఎస్ఐ ఆస్పత్రిని సందర్శించారు. ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలు, వైద్య పరికరాలు, రోగుల సౌకర్యాలు, ఉద్యోగుల సదుపాయాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా రోగులు, వారి సహాయకులు, ఉద్యోగులు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులతో చర్చించి లోటుపాట్లను తెలుసుకున్నారు. ఆపై వాటి ఆధారంగా ఎంపీ పార్లమెంట్‌లో ఎకరువు పెట్టారు. తర్వాత కేంద్ర కార్మికశాఖ మంత్రిని కలిసి వినతి పత్రాని సమర్పించారు. దీనిపై స్పందించిన కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ ఈఎస్ఐ ఆస్పత్రిలో అవసరమైన వసతులు కల్పించాలని ఆదేశించింది. అందులో భాగంగా 50 పడకల ఆస్పత్రిని వంద పడకల ఆస్పత్రిగా మార్చడం, శస్త్రచికిత్సల విభాగం, ప్రయోగశాల, అధునాతన చికిత్సా పరికరాలు, హాస్పిటల్ సిబ్బంది కోసం నివాసాలు, ఆస్పత్రి అభివృద్ధి కోసం కమిటీ, అవసరమైన తాగునీటి సదుపాయంతో పాటుగా ఉద్యోగుల పనిభారం తగ్గించేందుకు తగినంత సిబ్బంది నియామకాలు చేపట్టాలని సూచించింది.

ఇది పేదల ప్రభుత్వం



సంక్షేమ బుక్‌లెట్ అందుకుంటున్న సుబ్బమ్మ

వెంకటగిరి రూరల్: 'ఇది పేదల ప్రభుత్వం. మళ్లీ జగన్ ప్రభుత్వమే రావాలి'అని పట్టణంలోని బంగారుపేటకు చెందిన వలికల సుబ్బమ్మ(85) ఆకాంక్షించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆమె వద్దకు వెళ్లిన వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి వద్ద తన ఆకాంక్షను వెలిబుచ్చారు. జగన్ పాలనలో ప్రజలు, విద్యార్థులు, మహిళలు చల్లంగా జీవిస్తున్నారని తెలిపారు. అదే ప్రాంతానికి చెందిన యారాసి కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజాసమస్య పరిష్కారం కోసం స్వయంగా ప్రతి గడప వద్దకు వచ్చి తెలుసుకోవడం శుభ పరిణామమన్నారు. అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటామని తెలిపారు.

శ్రీవారి దర్శనానికి 6 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో 22 కంపార్ట్‌మెంట్లు నిండాయి. గురువారం అర్ధరాత్రి వరకు 65,937 మంది స్వామివారిని దర్శించుకోగా 24,01 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ. 4.28 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. దర్శన టిక్కెట్లు లేని భక్తులకు 6 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనం లభిస్తోంది.



నవరాత్రి బ్రహ్మోత్సవాలకు తిరుమల ముస్తాబైంది. కళ్లు మిరుమిట్లు గొలిపే విద్యుత్ వెలుగులు.. మనసు హత్తుకునే ఆధ్యాత్మిక ఏర్పాట్లతో ఆకట్టుకుంటోంది. ఈనెల 15 నుంచి 23వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. ఇందులో భాగంగా శనివారం రాత్రి వైఖానస ఆగమోక్తంగా బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ గావించేందుకు ఏర్పాట్లు పూర్తిచేసింది. - తిరుమల

మత్తు పదార్థాల వినియోగం అనర్థం



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటరమణారెడ్డి

తిరుపతి అర్బన్: మత్తు పదార్థాల వినియోగంతో జీవితాలు సర్వనాశనమవుతాయని కలెక్టర్ కే.వెంకటరమణారెడ్డి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో మత్తుపదార్థాల నివారణకు సంబంధించి అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మత్తు వాడకంతో వచ్చే అర్థాలపై అవగాహన కల్పించాలని చెప్పారు. పట్టణ, నగర ప్రాంతాల్లోనే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో, విద్యా సంస్థల్లో అవగాహన పెంచాలన్నారు. ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాల నివారణకు పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో గూడూరు ఆర్డీఓ కిరణ్‌కుమార్, ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారిణి శిరీష, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సుభాషిణి, అడిషనల్ ఎస్పీ లా అండ్ ఆర్డర్ కులశేఖర్, జిల్లా అటవీ శాఖాధికారి సతీష్, ఇంటెలిజెన్స్ బ్యూరో డీఎస్పీ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తుమ్మలగుంటకు బ్రహ్మోత్సవ శోభ



విద్యుత్ వెలుగుల్లో కల్యాణ వెంకన్న ఆలయం

తిరుపతి రూరల్: నవరాత్రి బ్రహ్మోత్సవాలకు తుమ్మలగుంట శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. రంగు రంగుల విద్యుత్ దీపాలతో దేదీప్యమానంగా వెలుగుతూ భక్తులను విశేషంగా ఆకర్షిస్తోంది. శనివారం సాయంత్రం 6.20 గంటలకు బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేయనున్నారు. ఉదయం స్వామి వారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి, నిత్య కైంకర్యాలు నిర్వహించనున్నారు. ఆ తర్వాత భక్తులకు స్వామివారి సర్వదర్శ భాగ్యం కల్పించనున్నారు. ఆ తర్వాత ఉత్సవర్లను అలంకార మండపానికి తీసుకొచ్చి ప్రత్యేక వేదికపై కొలువుదీర్చి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించనున్నారు. సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 8 వరకు పుణ్యాహ వచనం, మృత్సంగ్రహణం, సేనాధిపతి ఉత్సవం, యాగశాలలో అంకురార్పణ, శుద్ధి క్రతువులు ఆగమోక్తంగా నిర్వహించనున్నారు. యాగశాలలో నిర్వహించే అంకురార్పణ క్రతువులో నవధాన్యాలను నవపాలికల్లో నింపి సకల దేవతలను స్వామి వారి ఉత్సవాలకు ఆహ్వానించనున్నారు. అనంతరం స్వామి వారి బ్రహ్మోత్సవ ఏర్పాట్లు పర్యవేక్షణ చేసేందుకు విశ్వక్సేనుల వారిని మాడ వీధుల్లో ఊరేగింపుగా తీసుకువెళ్లనున్నారు.

దేదీప్యమానం..కల్యాణ వెంకన్న క్షేత్రం

తుమ్మలగుంట శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం విద్యుద్దీపాలతో శోభాయమానంగా వెలుగొందుతోంది. నవరాత్రి ఉత్సవాలకు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేపట్టారు. ఆలయానికి వచ్చే ప్రధాన రహదారుల వెంట, ఆలయ ప్రాంగణంలోనూ ఏర్పాటు చేసిన దేవతామూర్తుల విద్యుత్ కటౌట్లు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా విష్ణుమూర్తి దశావతారాల కటౌట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.

మహా పాదయాత్రకు అపూర్వ స్పందన

పాకాల: మండలంలోని పెద్దగోర్పాడు పంచాయతీలో చంద్రగిరి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చేపట్టిన గడప గడపకు మహాపాదయాత్రకు విశేష స్పందన లభించింది. శుక్రవారం ఆయన పంచాయతీ పరిధిలోని పెద్దగోర్పాడు హరిజనవాడ, కొత్తపల్లి, బావిరాగన్నచెరువు, సింగారెడ్డిపల్లి, పెద్దగోర్పాడు గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా తమ అభిమాన నేతను చూసి స్థానికులు ఉప్పొంగిపోయారు. బాణసంచా పేల్చుతూ.. పూల వర్షం కురిపిస్తూ.. గజమాలలు వేస్తూ అపూర్వ స్వాగతం పలికారు. మహిళలు మంగళహారతులు పడుతూ, గుమ్మడి కాయతో దిష్టితీసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ నవరత్నాలతో పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాయన్నారు.

సమస్యలు పరిష్కరిస్తూ.. వినతులు స్వీకరిస్తూ

గడప గడప కార్యక్రమంలో వచ్చిన వినతులు స్వీకరిస్తూ వాటిని పరిష్కరించాలని సబంధిత అధికారులను మోహిత్‌రెడ్డి ఆదేశించారు. పెద్దగోర్పాడు హరిజనవాడలో తరచూ విద్యుత్ సమస్యలు తలెత్తుతున్నాయని, అధికారులు స్పందించడం లేదని స్థానికులు మోహిత్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన ఆయన విద్యుత్ శాఖ ఎస్‌ఈతో మాట్లాడి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యుత్‌శాఖ అధికారుల నిర్లక్ష్యంపై అసహనం వ్యక్తం చేశారు.

అన్ని వర్గాల అభివృద్ధే ధ్యేయం

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఏకైక సీఎం జగనన్న మాత్రమేనని మోహిత్ కొనియాడారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ఆయన అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. సీఎం అడుగుజాడల్లో నడుస్తూ, ప్రజాసేవే పరమావధిగా చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని గుర్తుచేశారు. పెద్దగోర్పాడు పంచాయతీ అభివృద్ధికి రూ.3.18 కోట్లు వెచ్చించినట్టు వెల్లడించారు. పంచాయతీలో జగనన్న సమావేశ మందిరం, యోగా ధ్యానమందిరం, ఆర్వో వాటర్‌ప్లాంట్, కర్మక్రియల భవనం, ప్రజావేదిక, సీసీ రోడ్లు, నాడు–నేడుతో పాఠశాలల్లో మౌలిక వసతుల ఏర్పాటు వంటి అభివృద్ధి పనులు చేపట్టినట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ లోకనాథం, మండల కన్వీనర్ నంగా నరేష్‌రెడ్డి, కపిలేశ్వర్‌రెడ్డి, హరిప్రసాద్ రెడ్డి, భాస్కర్‌నాయుడు, హరికృష్ణారెడ్డి, పవన్‌కుమార్, మునిరత్నంరెడ్డి, మణి, హరి, రామకృష్ణమనాయుడు, రమేష్, ఎంపీటీసీ గౌతమి, వినాయక, ఏఎంసీ చైర్మెన్ లింగయ్య, బాబురెడ్డి, యతీశ్వర్‌రెడ్డి, రహీం, నాగూర్ పాల్గొన్నారు.


పెద్దగోర్పాడులో మోహిత్‌రెడ్డిని ఘనంగా స్వాగతిస్తున్న మహిళలు


అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధుడిని ఆప్యాయంగా పలకరిస్తున్న మోహిత్‌రెడ్డి

వైఎస్సార్‌సీపీలో చేరిక


పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, బియ్యపు పవిత్రారెడ్డి

ఏర్పేడు: మండలంలోని బండారుపల్లిలో శుక్రవారం జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో 40 కుటుంబాలకు పైగా వన్నెరెడ్డిలు, టీడీపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరారు. ఇందులో గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ వెంకటరెడ్డి, వెంకటరామిరెడ్డి, సుబ్బమ్మ, మధు, వెంకట్రాయులు, నరసమ్మ, శివ, నారాయణ, లక్ష్మి, పవన్, తరుణ్, మునిరత్నం, వెంకటమునిరెడ్డి, సుజాత, చంద్రారెడ్డి, హరిప్రియ తదితర 40 కుటుంబాలకు పైగా ఉన్నాయి. వారికి ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కుమార్తె బియ్యపు పవిత్రారెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు చెప్పారు. వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, సర్పంచ్ జీవిత, వైస్ ఎంపీపీ తిరుపతి జనార్దన్‌రెడ్డి, జ్యోతి, ఆదెమ్మ పాల్గొన్నారు.

నేటి నుంచి విద్యుత్ ఉద్యోగుల క్రీడా సంబరం

తిరుపతి రూరల్: రాష్ట్ర స్థాయి క్రీడా సంబరానికి తిరుపతి ముస్తాబవుతోంది. ఏపీ ట్రాన్స్‌కో, జెన్‌కో, ఎస్పీడీసీఎల్, సీపీడీసీఎల్, ఈపీడీసీఎల్ విద్యుత్ ఉద్యోగుల ఇంటర్ సర్కిల్ హాకీ, బాస్కెట్‌బాల్, షటిల్ పోటీలు–2023 శనివారం తిరుపతిలో ప్రారంభం కానున్నాయి. మూడు రోజుల పాటు ఈ పోటీలు నిర్వహించనున్నారు. శనివారం ఉదయం 9 గంటలకు ఎస్వీ ఆర్ట్స్ కళాశాల క్రీడా మైదానంలో ఈ పోటీలను ఎస్పీడీసీఎల్ సీఎండీ సంతోషరావు ప్రారంభించనున్నారు. రాష్ట్రంలోని నలుమూలల నుంచి దాదాపు 279 మంది విద్యుత్ ఉద్యోగులు వివిధ పోటీల్లో పాల్గొననున్నారు. ఎస్పీడీసీఎల్ తిరుపతి స్పోర్ట్స్ కౌన్సిల్ చైర్మన్, జిల్లా ఎస్‌ఈ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఇప్పటికే మూడు మైదానాల్లో ఏర్పాట్లు పూర్తిచేశారు. శుక్రవారం సాయంత్రం స్పోర్ట్స్ కౌన్సిల్ చైర్మన్ కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి వాసుదేవరెడ్డి పర్యవేక్షించారు. స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రతినిధులు వాసురెడ్డి, పురుషోత్తం, లీలారాం, అధికారులు పాల్గొన్నారు.


ఎస్వీ ఆర్ట్స్ కళాశాలలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న స్పోర్ట్స్ కౌన్సిల్ చైర్మన్ కృష్ణారెడ్డి, వాసుదేవరెడ్డి

ఏటీఎం చోరీ కేసును ఛేదించిన పోలీసులు

తిరుపతి క్రైం: తిరుపతిలో గతనెల 14వ తేదీన తెల్లవారుజామున ఏటీఎంలో జరిగిన నగదు చోరీ కేసును తిరుపతి రూరల్ పోలీసులు ఛేదించినట్లు జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. తిరుపతిలోని ఎంఆర్‌పల్లి పరేడ్ గ్రౌండ్స్‌లో విలేకరులకు వివరాలు వెల్లడించారు. గత నెల 14వ తేదీన తెల్లవారుజామున తిరుపతి రూరల్ మండలం, ధనలక్ష్మి నగర్, కెనరా బ్యాంక్ సమీపంలో ఉన్న ఎస్‌బీఐ ఏటీఎంలోని 18 లక్షల ఇరవై ఆరు వేల 500 రూపాయలను గుర్తుతెలియని దొంగలు దోచుకెళ్లారు. ఘటనా స్థలంలో దొరికిన ఫింగర్ ప్రింట్ ఆధారంగా దర్యాప్తు చేపట్టగా ఇదే తరహా దొంగతనం హిమాచల్‌ప్రదేశ్‌లోని చిగురువాడ పోలీస్ స్టేషన్లో జరిగినట్లుగా గుర్తించారు. అక్కడ దొరికిన ఆధారాలను బట్టి హరియాణా రాష్ట్రానికి చెందిన మేవాత్ గ్యాంగ్ ఏటీఎం చోరీ చేసినట్లుగా గుర్తించారు. ఈ గ్యాంగ్‌ను తిరుపతి రూరల్ మండలం గరుడాద్రి అపార్ట్‌మెంట్స్ సమీపంలో శుక్రవారం అరెస్ట్ చేశారు. విచారణలో నిందితులు సర్దార్ ఖాన్, వసీం, అర్షద్‌ఖాన్, ఇర్షాద్ అలియాస్ అప్సర్ కాన్, నసీరుద్దీన్ అలియాస్ నస్రు ఏటీఎం దొంగతనం చేసింది తామేనని ఒప్పుకున్నారు. వీరి వద్ద నుంచి రెండు లక్షల రూపాయలు, తిరువళ్లూరులో దొంగిలించిన ఈకోస్పోర్ట్ కారు, 21 కేజీల గంజాయి, రెండు నాటు తుపాకులు, గ్యాస్ గన్, గ్యాస్ సిలిండర్, ఆక్సిజన్ సిలిండర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ గ్యాంగ్‌కే చెందిన రహడీ సద్దాం, అమీర్ ఖాన్ పరారీలో ఉన్నారు. వారిని కూడా త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు తెలిపారు. కాగా, పట్టుబడిన నిందితులపై వివిధ రాష్ట్రాల్లో కేసులు నమోదయ్యాయని పోలీసులు చెప్పారు.


పట్టుబడిన గంజాయి, నాటు తుపాకులను చూపిస్తున్న ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి

మానసిక ధైర్యంతోనే క్యాన్సర్‌కు చెక్


క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న వర్సిటీ అధికారులు, టాటా క్యాన్సర్ ఆస్పత్రి డాక్టర్లు

తిరుపతి సిటీ: మానసిక ధైర్యంతోనే క్యాన్సర్ నిర్మూలించవచ్చని పద్మావతి మహిళా వర్సిటీ వీసీ డీ.భారతి తెలిపారు. వర్సిటీ స్టూడెంట్ అఫైర్స్, హెల్త్ సెంటర్, కాలేజ్ ఆఫ్ నర్సింగ్, టాటా క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ సంయుక్తంగా శుక్రవారం ఇంజినీరింగ్ కళాశాలలోని ధృతి కాన్ఫరెన్స్ హాల్‌లో నేషనల్ పాలియేటివ్ కేర్ డే అండ్ బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. మానసిక ధైర్యం, కచ్చితమైన అవగాహనతో క్యాన్సర్‌ను నివారించవచ్చన్నారు. క్యాన్సర్ రహిత సమాజ స్థాపనే లక్ష్యంగా టాటా క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ పనిచేస్తోందని చెప్పారు. అనంతరం రిజిస్ట్రార్ ఆచార్య రజిని మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా బ్రెస్ట్ క్యాన్సర్ మొదటి స్థానంలో ఉందన్నారు. మనిషి జీవనశైలి, జన్యువులు, పర్యావరణ ప్రభావంతో క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందన్నారు. అనంతరం టాటా క్యాన్సర్ ఆస్పత్రి వైద్యులు రవికిరణ్, సంధ్య వక్తలుగా విచ్చేసి క్యాన్సర్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గుర్తించాల్సిన విధానాలను వివరించారు. స్టూడెంట్ రిలేషన్ డీన్ ఆచార్య కాత్యాయిని, హెల్త్ సెంటర్ అధికారి అనన్య, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ గంగాభవాని, అధ్యాపకులు శారద, నిర్మల పాల్గొన్నారు.

వేదిక్ వర్సిటీలో ఘనంగా మాతృభూమికి వందనం


కార్యక్రమంలో వీసీ, అధ్యాపకులు, వలంటీర్లు

తిరుపతి సిటీ: శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయంలో శుక్రవారం మాతృభూమికి వందనం అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వీసీ ఆచార్య రాణీ సదాశివమూర్తి పాల్గొని, త్రివర్ణ రంగులతో రూపొందించిన కలశాల్లో మట్టి, బియ్యం సేకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. స్వాతంత్ర సమరయోధులు, అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి కీర్తిని కొనియాడారు. భారతదేశంలో పుట్టడం మన అదృష్టమని, భారతీయతను, భరతజాతి గౌరవాన్ని, భారతదేశ గొప్పతనాన్ని నలుదిశలా వ్యాప్తి చేయాల్సి బాధ్యత మనందరి పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ రాధేశ్యామ్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు నీలకంఠం, భారత్ శేఖరచార్యులు, గణేష్ ప్రసాద్ భట్, ఫణి, యజ్ఞేశ్వర యాజులు పాల్గొన్నారు.

తెగిన పేగుబంధం!

- విద్యుత్‌షాక్‌తో చిన్నారి మృతి

దక్కిలి: విద్యుత్ వైరు తల్లిదండ్రుల పేగుబంధాన్ని తెంచింది. బుడిబుడి అడుగులు.. ముద్దుముద్దు పలుకులతో సందడిగా తిరిగే చిన్నారి ప్రాణాలను బలితీసుకుంది. తల్లిదండ్రులకు కడుపు కోతను మిగిల్చింది. ఈ ఘటన దక్కిలి మండలం, నరసనాయుడుపల్లి దళితవాడలో శుక్రవారం ఉదయం విషాదాన్ని నింపింది. స్థానికులు, పోలీసుల కథనం.. నరసనాయుడుపల్లి దళితవాడకు చెందిన పెంచలనరసింహులు, సుబ్బలక్ష్మి దంపతుల కుమారుడు మోరా పెంచలప్రసాద్ (4) శుక్రవారం ఉదయం ఇంటి నుంచి బహిర్భూమి నిమిత్తం వీధిలోకి వచ్చాడు. అదే సమయంలో అక్కడ ఉన్న విద్యుత్ స్తంభం దగ్గర ఎల్‌టీ లైన్ తెగిపడి ఉంది. ఊహ తెలియని ఆ చిన్నారి విద్యుత్ తీగకు తగలడంతో షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందాడు. వెంటనే మెయిన్‌లైన్ విద్యుత్ సరఫరా నిలుపుదల చేసి బాలుడి మృత దేహాన్ని పక్కకు తీశారు. విషయం తెలుసుకున్న దక్కిలి ఎస్‌ఐ నాగరాజు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాలుడి మృతదేహం వద్ద తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. కేసు దర్యాప్తులో ఉంది.


పెంచలప్రసాద్ మృతదేహం వద్ద రోదిస్తున్న తల్లిదండ్రులు

బ్రహ్మోత్సవాలకు మేము సైతం


రిటైర్డ్ ఉద్యోగులతో మాట్లాడుతున్న డీపీటీఓ చెంగల్‌రెడ్డి

తిరుపతి అర్బన్: శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు శనివారం నుంచి ప్రారంభంకానున్న నేపథ్యంలో పలువురు ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు శుక్రవారం డీపీటీఓ చెంగల్‌రెడ్డిని ఆయన చాంబర్‌లో కలిశారు. బ్రహ్మోత్సవాల్లో భక్తులకు సేవ చేసుకోవడానికి స్వచ్ఛందంగా ముందుకొస్తున్నట్టు వెల్లడించారు. తమ సేవలు వినియోగించుకోవాలని కోరారు.